మనం
కడప | అన్నమయ్య

## మానవత్వానికి ప్రతిరూపం ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్‌కు రూ.1,20,000 ఆర్థిక సాయం



వివరాలు 4లో





# రాజంపేటలో జనసేన 'సునామీ'

వైసీపీ కంచుకోట బద్దలు! - సాతుపల్లిలో యల్లటూరికి బ్రహ్మరథం..

బైకుల ర్యాలీతో దద్దరిల్లిన పురవీధులు - జనసేన బలంతో కూటమికి విజయ సోపానం

రాబోవు స్థానిక ఎన్నికల విజయానికి ఎదురులేని సంకేతం!





మనం ప్రతినిధి రాజంపేట సెప్టెంబర్ 20

"రాజంపేట పురపాలక రాజకీయాల్లో సమూల మార్పునకు తెరలేచింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయదుందుభికి ఎదురులేదని స్పష్టం చేస్తూ.. వైసీపీ కంచుకోటగా భావించే సాతుపల్లి 11వ వార్డులో జనసేన సునామీ సృష్టించింది. జనసేన రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి యల్లటూరి శ్రీనివాసరాజు రాజకీయ చతురతతో ఏకంగా 100 కుటుంబాలు వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నాయి. స్వయంగా యల్లటూరి శ్రీనివాసరాజు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం తో, సాతుపల్లిలో వైసీపీ ప్రాబల్యం పూర్తిగా తుడిచిపెట్టుకు పోయి జనసేన జెండా రెపరెపలాడింది.

ఈ భారీ చేరికల సందర్భంగా సాతుపల్లి పురవీధులు జనసేన నినాదాలతో దద్దరిల్లాయి. యువనేత రేవూరి చిన్న ఆధ్వర్యంలో 50 బైకులతో చేపట్టిన భారీ ర్యాలీ, బాణాసంచా మోతలు, మహిళల మంగళహారతుల నడుమ ప్రజలు యల్లటూరికి అపూర్వ స్వాగతం పలికారు. "నేటి నుంచి సాతుపల్లి ప్రజలు నా కుటుంబ సభ్యులే.. ఒక్క ఫోన్ కాల్‌తో మీ సమస్యల పరిష్కారానికి వాలిపోతా" అంటూ యల్లటూరి ఇచ్చిన భరోసా స్థానికుల్లో కొండంత ధైర్యాన్ని నింపింది. ఈ పరిణామం రాజంపేటలో కూటమి బలాన్ని రెట్టింపు చేయడమే కాకుండా, మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే కూటమి ప్రభంజనానికి స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చింది."

### 50 బైకుల ర్యాలీతో దద్దరిల్లిన పురవీధులు

సాతుపల్లి 11వ వార్డులో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. జనసేన యువ నాయకుడు రేవూరి చిన్న నేతృత్వంలో పార్టీ కార్యాలయం నుంచి సాతుపల్లి వరకు దాదాపు 50 బైకులతో చేపట్టిన ప్రదర్శన పట్టణవ్యాప్తంగా విశేష ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ చిత్రపటాలు, పార్టీ జెండాలతో యువత హోరెత్తించారు. స్థానిక ప్రజలు, మహిళలు పూలవర్షం కురిపిస్తూ యల్లటూరి శ్రీనివాసరాజుకు బ్రహ్మరథం పట్టారు.

### యువత వెన్నంటే ఉంటా.. ఉపాధికి కొండంత భరోసా

ఈ సందర్భంగా యల్లటూరి శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. రాజంపేట మార్పునకు యువశక్తే కీలక పునాది అని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నష్టపోయిన యువతకు కూటమి పాలనలో సరైన న్యాయం జరుగుతుంది. స్థానికంగా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించి ప్రతి యువకుడి భవిష్యత్తుకు భరోసానిచ్చే బాధ్యత నాది. పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో అడుగులు వేసే ఏ ఒక్క యువకుడినీ విస్మరించే ప్రసక్తే లేదు" అని పేర్కొన్నారు.

### 'ఒక్క ఫోన్ కాల్‌తో వాలిపోతా' – సాతుపల్లి అభివృద్ధికి హామీ

గత పాలకులు సాతుపల్లి మౌలిక వసతులను గాలికొదిలేశారని యల్లటూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈ రోజు నుంచి సాతుపల్లిలోని ప్రతి గడప నా కుటుంబమే. వార్డులో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర ఏ సమస్య ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురండి. ఒక్క ఫోన్ కాల్ చేస్తే క్షణాల్లో మీ ముంగిట ఉంటాను" అని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి పథకాలను వార్డులోని ప్రతి అర్హుడికీ చేరేలా చూస్తామన్నారు.

### వైసీపీ వైఫల్యాలపై క్షేత్రస్థాయి తిరుగుబాటు

దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న కుటుంబాలను, కార్యకర్తలను విస్మరించినందుకే తాము వైసీపీని వీడి జనసేనలో చేరినట్లు నూతనంగా చేరిన కుటుంబాలు వెల్లడించాయి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టిన ఫలితమే నేడు సాతుపల్లిలో ఆ పార్టీ పూర్తిగా ఖాళీ కావడానికి కారణమని వారు తెలిపారు. ఈ తిరుగుబాటు రాజంపేట రాజకీయాల్లో వైసీపీకి పెద్ద దెబ్బగా మారింది.

### జనసేన బలంతో కూటమికి విజయ సోపానం

రాజంపేట మున్సిపాలిటీలో జనసేన పార్టీ వేగంగా పుంజుకుంటున్న తీరు కూటమి విజయానికి బలమైన పునాదిగా మారుతోంది. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, యల్లటూరి శ్రీనివాసరాజు నాయకత్వ పటిమతో అట్టడుగు వర్గాలు, యువత జనసేన వైపు పెద్దఎత్తున ఆకర్షితులవుతున్నారు. క్షేత్రస్థాయిలో జనసేనకు పెరుగుతున్న ఈ ప్రజాబలం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి తిరుగులేని అస్త్రంగా మారింది. ఒక్కో వార్డులో పాత కంచుకోటలను బద్దలు కొడుతూ జనసేన విస్తరిస్తుండటంతో కూటమి ఐక్యతకు సరికొత్త ఉత్సాహం లభించింది. వార్డు స్థాయిలో జనసేన సాధిస్తున్న ఈ ఆదరణే రాజంపేటలో కూటమి చారిత్రక విజయానికి ప్రధాన సోపానంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. లిస్థానిక సమరానికి ఎదురులేని సంకేతం.. కూటమి

### క్లీన్‌స్వీప్ ఖాయం

క్షేత్రస్థాయిలో అహర్నిశలు పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని యల్లటూరి స్పష్టం చేశారు. సాతుపల్లి 11వ వార్డులో వైసీపీ ఖాళీ కావడం అనేది రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఏకపక్ష విజయానికి నిదర్శనమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట పట్టణంలో కూటమి విజయదుందుభిని ఎవరూ అడ్డుకోలేరని తేల్చిచెప్పారు.





# రాజంపేటలో పసుపు ప్రభంజనం

ఓటు బ్యాంకు రాజకీయాలకు చెక్ – అభివృద్ధి వైపే ముస్లింల మొగ్గు

తిరుగులేని వ్యూహంతో చమర్తి కార్యాచరణ – కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

కదం తొక్కిన మైనారిటీ శ్రేణులు – అగ్ర నాయకుల సమక్షంలో ఐక్యతా గర్జన

చమర్తి జగన్ నాయకత్వ పటిమ- రాజంపేటలో కూటమికి దక్కిన తిరుగులేని ప్రజా సైన్యాధ్యక్షుడు!







మనం ప్రతినిధి రాజంపేటసెప్టెంబర్ 20

రాజకీయాల్లో నాయకుడి ప్రభావం కేవలం ప్రసంగాలతో ముగిసిపోదు; ప్రత్యర్థి వర్గాలను సైతం తన ఆలోచనా విధానంతో ఆకర్షించి, స్వపక్షంలోకి నడిపించగల సమర్థతలోనే నాయకత్వ అసలైన బలం కనిపిస్తుంది. రాజంపేట గడ్డపై చమర్తి జగన్ మోహన్‌రాజు ఈరోజు అదే నాయకత్వ చాణక్యాన్ని నిరూపిస్తున్నారు. నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ఒకే వర్గానికి కట్టుబడి ఉన్నట్లు భావించిన మైనారిటీలు, నేడు ఉస్మాన్ నగర్ వేదికగా 100 కుటుంబాలతో స్వచ్ఛందంగా పసుపు కండువా కప్పుకున్నారంటే అది చమర్తి పట్ల ప్రజల్లో ఏర్పడిన తిరుగులేని విశ్వసనీయతకు నిదర్శనం. ప్రతి వార్డులోనూ, ప్రతి గడపలోనూ సైనికుల్లాంటి కార్యకర్తలను తయారుచేస్తూ, రాజంపేటను కూటమికి అజేయమైన రాజకీయ దుర్గంగా మార్చడంలో ఆయన వ్యూహరచన అద్భుతమైన ఫలితాలను ఇస్తోంది.

కూటమి శ్రేణులకు నేడు ఒక స్పష్టమైన దిక్సూచి, కష్టపడే కార్యకర్తకు కొండంత అండగా నిలిచే ధైర్యం చమర్తి జగన్ నాయకత్వం రూపంలో లభించాయి. కార్యకర్తలు చేయాల్సిందల్లా–ఆయన కార్యాచరణను పూర్తి సమన్వయంతో క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడమే. నాయకుడు ముందుండి నడుస్తున్నప్పుడు, వ్యూహం పక్కాగా అమలవుతున్నప్పుడు పార్టీలో అంతర్గత సమన్వయం మరింత పెరగాలి. కొత్తగా చేరిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుల్లా కలుపుకుంటూ, చమర్తి ఆశిస్తున్న 'వార్డు వార్డునా పసుపు దళం' అనే లక్ష్యాన్ని నిజం చేయడమే కార్యకర్తల తక్షణ కర్తవ్యం. చమర్తి జగన్ నాయకత్వ స్ఫూర్తితో కూటమి కేడర్ కదం తొక్కితే, రాజంపేట భవిష్యత్ రాజకీయాల్లో కూటమి జైత్రయాత్రను ఎవరూ ఆపలేరు'

### ఉస్మాన్ నగర్‌లో చేరికల జోరు.. 100 కుటుంబాలకు పసుపు కండువాలు

రాజంపేట పట్టణం 1వ వార్డు ఉస్మాన్ నగర్ పరిధిలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మైనారిటీలు ఏకతాటిపైకి వచ్చారు. సీనియర్ నాయకులు సయ్యద్ ముజఫర్ అహ్మద్, ఎస్.జి. ఇనాయితుల్లా, ఎస్.ఎండి. కరీమ్ ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు చమర్తి జగన్ మోహన్ రాజు సమక్షంలో టీడీపీలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన చమర్తి, పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

### ప్రతి వార్డులోనూ పసుపు దళం.. తిరుగులేని వ్యూహంతో చమర్తి కార్యాచరణ

నియోజకవర్గంలో కూటమి పట్టును మరింత పటిష్టం చేసేందుకు చమర్తి పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. రాజంపేట పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి వీధిలో పసుపు జెండా రెపరెపలాడించడమే లక్ష్యంగా కార్యకర్తలను, స్థానిక నాయకులను ఏకతాటిపైకి తెస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ, క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరిస్తూ పార్టీకి తిరుగులేని ప్రజా పునాదిని నిర్మిస్తున్నారు.

### సమన్వయంతో ముందుకు.. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

పార్టీ పటిష్టతకు నాయకులు, శ్రేణులు సమన్వయంతో కదలాలని చమర్తి పిలుపునిచ్చారు. మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి తాను ముందుంటానని స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టానికి తగిన గుర్తింపు ఉంటుందని, సమష్టి కృషితో రాజంపేటలో తెలుగుదేశం పార్టీని అజేయ శక్తిగా మార్చాలని దిశానిర్దేశం చేశారు.

### కదం తొక్కిన మైనారిటీ శ్రేణులు.. అగ్ర నాయకుల సమక్షంలో ఐక్యతా గర్జన

ఈ భారీ చేరికల కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకత్వం, మైనారిటీ ముఖ్య నేతలు పెద్ద ఎత్తున పాల్గొని చమర్తి నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డయ్య నాయుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్, సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ చంద్రమౌళి, మైనారిటీ సీనియర్ నాయకులు షామీర్ భాష, మాజీ సర్పంచ్ హబీబ్, సిరాజ్, మోసిన్ ఖాన్, ఫజురుల్లాతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం మహిళలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా నానబాల పురుషోత్తంకు ప్రశంసాపత్రం, షీల్డ్ ప్రదానం



రైల్వేకోడూరు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : ఇటీవల రైల్వేకోడూరులో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించినందుకు గాను, మెగా యూత్ ఫోర్స్ స్టేట్ కో-కన్వీనర్ నానబాల పురుషోత్తంకు అరుదైన గౌరవం దక్కింది. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ స్టార్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మెగాస్టార్, పద్మవిభూషణ్ డాక్టర్ చిరంజీవి చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపిక ను అందుకున్నారు. ఈ విషయాన్ని నానబాల పురుషోత్తం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా నానబాల పురుషోత్తం మాట్లాడుతూ ఆగస్టు 22న రైల్వేకోడూరులో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాం. స్థానిక చందన్ సినిమాస్‌లో 'శంకర్ దాదా ఎంబిబిఎస్ చిత్రం ను ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసి, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, బాణసంచా పేలుస్తూ శుభాకాంక్షలు తెలియజేశాం. ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తూ ఈ గౌరవాన్ని అందించారు అని తెలిపారు. మెగా యూత్ ఫోర్స్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ నిర్మాత కొణిదెల సుష్మిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వేడుకలను విజయవంతం చేసిన తమ బృందాన్ని మెగాస్టార్ ప్రత్యేకంగా అభినందించడం పట్ల పురుషోత్తం ఆనందం వ్యక్తం చేశారు. తమను ఎంతగానో ప్రోత్సహించి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం కల్పించిన కొణిదెల సుష్మితకు మరియు మెగా యూత్ ఫోర్స్ బృందానికి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మానవత్వానికి ప్రతిరూపం ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్‌కు రూ.1,20,000 ఆర్థికసాయం

**గల్ఫ్ జనసేన కువైట్, స్థానిక జనసైనికుల సమిష్టి ఉదారత**

**ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా చెక్కు అందజేత**

**కష్టాల్లో ఉన్న కుటుంబానికి కొండంత భరోసా**



రైల్వే కోడూరు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలోనూ, ఆపదలో ఉన్నవారికి హస్తం అందించడంలోనూ జనసేన నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని మరోసారి రుజువైంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జీవనోపాధి కోల్పోయిన రైల్వే కోడూరు నియోజకవర్గం, వైకోట గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఆటో డ్రైవర్ చాపల శివాజీ కుటుంబానికి గల్ఫ్ జనసేన కువైట్ విభాగం మరియు స్థానిక జనసైనికులు రూ. 1,20,000 ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. వైకోట గ్రామానికి చెందిన చాపల శివాజీ ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవారు. అయితే అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కుడికాలు తీవ్రంగా గాయపడి విరిగిపోయింది. తన వద్ద ఉన్న సొంత నిధులన్నింటినీ ఖర్చు చేసి శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ, సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. ఒకవైపు ఆటో నడపలేని పరిస్థితి, మరోవైపు కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యతతో శివాజీ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయింది. గల్ఫ్ జనసేన కువైట్ స్థానిక నాయకులు శివాజీ కుటుంబ పడుతున్న కష్టాలను గుర్తించిన వైకోట యువ నాయకులు అల్లం ప్రేమ్‌రాయల్, కొమ్మినేని బాలాజీ తక్షణమే స్పందించి గల్ఫ్ జనసేన కువైట్ సభ్యులను సంప్రదించారు. ఈ విజ్ఞప్తిపై గల్ఫ్ జనసేన కువైట్ ప్రతినిధులు తక్షణమే రూ. 60,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అదే సమయంలో స్థానిక జనసైనికులు కంచన శ్రీకాంత్, సందీప్, అరవింద్ ముగ్గురూ కలిసి మరొక రూ. 60,000 ఆర్థిక సాయాన్ని సమీకరించారు. దీంతో మొత్తం రూ. 1,20,000 నిధి సమకూరింది. ఆదివారం హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా బాధితుడు చాపల శివాజీ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న జనసైనికులు మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా నిలుస్తున్న గల్ఫ్ జనసేన కువైట్ ప్రతినిధులను, స్థానిక జనసైనికులను ప్రత్యేకంగా అభినందించారు. స్వదేశానికి దూరంగా ఉన్నప్పటికీ మాతృభూమిపై, తోటి మానవులపై చూపుతున్న ప్రేమాభిమానాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. శివాజీని ఈ కార్యక్రమానికి సురక్షితంగా తీసుకు రావడంలోనూ, మొత్తం సహాయ కార్యక్రమాన్ని దగ్గరుండి విజయవంతంగా సమన్వయం చేయడంలోనూ కీలకంగా వ్యవహరించిన జనసేన పార్టీ నాయకులు చవ్వాకుల రెడ్డి మణి, కేశం శెట్టి రమేష్, నల్లంశెట్టి నరసింహులు, చిల్లా రమేష్‌లకు గల్ఫ్ జనసేన కువైట్ బృందం హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా గల్ఫ్ జనసేన కువైట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందించేందుకు ముందుంటామని తెలిపారు. మానవత్వమే మన బలం సేవే మన బాధ్యత" అనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# పేదల వైద్యానికి సీఎం సహాయనిధి భరోసా

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీలో తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**








మనం న్యూస్ రాజంపేట సెప్టెంబర్ 20 అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వ అండగా నిలుస్తుందని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం నాడు స్థానిక పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 43 మందికి రూ.38,74,856 ల చెక్కులను లబ్ధిదారులకు పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికఇబ్బందులతో వైద్యం చేయించు కోలేని కుటుంబాలకు సీఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చమర్తి సూచించారు. అంతకుముందు లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పట్ల చంద్రబాబుకి,ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గార్లకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చమర్తి భగీరథ ప్రయత్నం సఫలం

**మంచికి కరుణిస్తున్న గంగమ్మ,,**

**చమర్తి సంకల్పంకు తోడవుతున్న గంగమ్మ తల్లి కటాక్షం**

**ఓదివీడు గ్రామం కావలి పల్లి నందు త్రాగునీటి కష్టాలు తొలగించిన చమర్తి**

**రాజంపేట నియోజకవర్గంలో చమర్తి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ఎక్కడ త్రాగునీటి బోర్లు వేయించిన అక్కడ నీళ్లు పడటం ఆ గ్రామ ప్రజల అదృష్టం**

వీరబల్లి, మనం న్యూస్ : ఓదివీడు గ్రామం కావలపల్లి గ్రామస్తులు త్రాగునీటి సమస్యతో మహిళలు ఇబ్బందులు పడు తుండడంతో వారు ఈ మధ్య రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దృష్టికి తెలియజేయడంతో వారు సాను కూలంగా స్పందించి కూటమి ప్రభుత్వంలో ప్రజలు త్రాగునీటితో ఇబ్బందులు పడకూడదని వెంటనే అధికారులతో మాట్లాడి అక్కడ వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించగా వెంటనే ఆ గ్రామంలో త్రాగునీటి బోరు వేయించగా అక్కడ 1.5 ఇంచుల త్రాగునీరు పడటంతో ఆ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారి కళ నెరవేరడంతో ఆ గ్రామస్తులు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజుకి మరియు కూటమి ప్రభుత్వానికి అధికారులకు ధన్యవాదాలు తెలపడం జరిగినది.

# అనుంపల్లిలో ఘనంగా వినాయకచవితి సంబరాలు

**రూ.86 వేలకు లడ్డు వేలం పాట పాడిన పసుపులేటి వెంకటరమణ**



చిట్వేలి సెప్టెంబర్ 20 మనం న్యూస్: మండల పరిధిలోని అనుంపల్లి గ్రామంలో సకల శు భకార్యాలకు మొదట వినాయకునీ ప్రార్థిస్తాము వినాయక చవితి సందర్భంగా వినాయక చవితి సంబరాలు అంగరంగ వైభవంగా ఆకాశాన్ని అంటే అంత సంబరంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అత్యంత భక్తితో నేటి వరకు వినాయకుని ఆరాధించి ఆదివారం ఉదయం నుండే పిల్లలకు ఆటలు పోటీలు రంగవల్లులు ఉట్టి కొట్టడం అనేక రకాల కార్యక్రమాలతో సంబరాలు జరిగాయి భారీ స్థాయిలో పసుపులేటి వారు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు గ్రామస్తులు మొత్తం మరియు బయట ప్రాంతాల వారు కూడా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే లడ్డు వేలం పాట ఎన్నడూ లేని విధంగా 86 వేల రూపాయలు పసుపులేటి శ్రీనివాసులు కొడుకు వెంకటరమణ లడ్డు పాట పాడడం జరిగింది కరతాల ధ్వనులతో గ్రామస్తులంతా ఆయనను వారి ఇంటి వరకు ఆ ప్రసాదముతో మేళా తాళాలతో తీసుకుపోవడం జరిగింది చివరిగా ప్రతి ఇంట స్వామి వారు ఊరేగింపు జరిగినప్పుడు ప్రసాదాన్ని స్వీకరించడం తిరిగి ఆ గ్రామస్తులకు ప్రతి ఇంటి వారికి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ప్రసాదమును కూడా ఇవ్వడం జరిగింది ఆ గ్రామస్తులు ఐక్యతకు సమైక్యతకు అందరూ కూడా కలిసి ఉండడం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది గ్రామస్తులు మరియు యువకులు మాట్లాడుతూ వినాయక చవితి సంబరాలు అనేటివి గ్రామ ఐక్యతను సూచించే విధంగా ఉండాలే కాని గ్రామంలో అనైక్యతకు దారితీయకూడదని తమ గ్రామంలో ఎప్పుడు కూడా కులమతాలకు అతీతంగా వినాయక చవితి సంబరాలు కలిసిమెలిసి చేసుకోవడం జరుగు తుందని గ్రామంలోని యువకులు తెలియజేశారు పెద్దలు పిల్లలు మహిళలు యువత భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# చాందిని బండిపై విహరించిన వినాయకుడు

**ఆకట్టుకున్న కోలాట నృత్య ప్రదర్శనలు**



ఒంటిమిట్ట సెప్టెంబరు 19 (మనం న్యూస్) వినాయక చవితి పండుగ పురస్కరించుకుని ఒంటిమిట్ట కల్లా వీధిలో ఏర్పాటు చేసిన గణనాథునికి 7 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలందుకున్న గణ నాథుడి నిమజ్జన కార్యక్ర మాన్ని ఆదివారం సాయం త్రం ఘనంగా నిర్వహిం చారు. కమిటీ సభ్యులు ప్రత్యేకంగా చాందిని బండిని అలంకరించి స్వామి విగ్రహాన్ని గ్రామో త్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత, మహిళలు, చిన్నారులు రంగులు చల్లు కుంటూ, బాణసంచా కాలుస్తూ, వినాయక భజనలతో సందడి చేశారు. భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీసభ్యులు, యువత, మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. డీజే పాటల నడుమ స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాకారులు ప్రదర్శించిన కోలాటాలు, నాటకాలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది.



# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి - కనీస వేతనం 42,000 ఇవ్వాలని డిమాండ్





రైల్వేకోడూరు, సెప్టెంబర్ 20, మనం న్యూస్ : కార్మికులు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను పరిరక్షించుకోవడానికి, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయడంతో పాటు కనీస వేతనం రూ 42,000 చెల్లించేలా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పిలుపు నిచ్చారు. రైల్వేకోడూరులోని ఎన్జీవో హోంలో నిర్వహించిన సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు ఉద్యోగులు, కార్మికులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటూ, కార్పొరేట్లు అమెరికా సామ్రాజ్యవాదులకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నాయని మండి పడ్డారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఆహారం, వస్త్రం, విద్య, ఉద్యోగం మరియు సమాన అవకాశాలు లభించే దోపిడీ లేని సమాజం కేవలం సోషలిజంలోనే సాధ్యమవుతుందన్నారు. "సోషలిజం, కమ్యూనిజం లేవు" అని ప్రచారం చేసే పాలకవర్గాలకు రాజస్థాన్ ఎడారి ప్రాంత మున్సిపాలిటీ ఎన్నికల్లో మతోన్మాద పార్టీని ఓడించి ఎర్రజెండా ఎగరవేయడమే సరైన సమాధానమని, భవిష్యత్తు సోషలిజందేనని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయకపోవడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నిత్యావసర ధరలు అమాంతం పెరిగినా కార్మికుల కనీస వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని, జీఎస్టీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు యూపీఐ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది పాటు సుదీర్ఘంగా పోరాడి నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయించుకున్న రైతుల పోరాటం, మరియు ఢిల్లీ విద్యార్థుల పోరాటాలు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో కార్మికులు, ఉద్యోగులందరూ ఐక్యమై హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సి. హెచ్. చంద్రశేఖర్, ఎపిఎండిసి పోరాట జేఏసీ కన్వీనర్ ఆర్. వెంకటేష్, మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్ త్రివేణినాయకులు ముత్యాల శ్రీనివాసులు, పులగంటి శ్రీనివాసులు, విజయ్, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు శ్రీలక్ష్మి పాల్గొన్నారు. అలాగే సిఐటియు మండల కన్వీనర్ పి. జాన్ ప్రసాద్, చిట్వేల్ మండల కన్వీనర్ వై. సుజాత, పెనగలూరు మండల కన్వీనర్ బి. శిరీష, వివోఏ యానిమేటర్స్ జిల్లా నాయకులు నగిరిపాటి ఆనంద్, బి.వి. రమణ, రోజా, అమరావతి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్‌నాయకులు ఎం.సుబ్బరాయుడు, అంకయ్య, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు బి. రాజశేఖర్, రవి, బద్రి, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పందికాళ్ళ మణి,శంకర్ పాల్గొన్నారు.

# గణనాథుడి దర్శనం సకల పాప హరణం

## విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన: టిడిపి నాయకులు పాటూరు శ్రీనివాసులు రెడ్డి





చిట్వేలి సెప్టెంబర్ 20 మనం న్యూస్: గణనాథుడి దర్శనం, ఆయన ఆశీర్వాదం సకల పాప హరణం అని టిడిపి నాయకులు పాటూరు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిట్వేలీ మండల పరిధిలోని కెఎస్ అగ్రహారం హరిజనవాడ గ్రామానికి చెందిన పెయింట్ కాంట్రాక్టర్ పెంచలయ్య, స్థానిక గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఆదివారం కేఎస్ అగ్రహారం హరిజనవాడ గ్రామానికి విచ్చేసి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటగా ముక్కోటి దేవతలలో మొదటగా పూజించేది ఆ గణనాథుడినే నని, ఆయన అన్ని శుభాలకు అధిపతి అని విఘ్నేశ్వరుని పూజిస్తే సకల పాపాలు, పోతాయని అన్నారు. మా సొంత గ్రామం అయినా కేఎస్ అగ్రహారం గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అలాగే గ్రామ ప్రజలు చూపించిన ప్రేమ, ఆప్యాయత నేను ఎప్పటికీ మర్చిపోలేనని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, కూటమి పార్టీల నాయకులకు విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో, ఆనందంగా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆయన దీవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చిన్న, స్థానిక హరిజనవాడ గ్రామస్తులు, మహిళలు, యువత, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# 2 లక్షలు రూపాయలు పలికిన గణేష్ లడ్డు



రాజంపేట సెప్టెంబర్ 20(మనం న్యూస్) రాజంపేట పట్టణంలోని సాయి నగర్ లో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన లడ్డును ఆదివారం అదే వీధిలో నివాసం ఉంటున్న నీలి ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు నిర్వహించిన వేలం పాటలో 2 లక్షల పదివేల రూపాయలకు పాట నిర్వహించి లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాయి నగర్ లో ఏర్పాటు చేస్తున్న గణేష్ మండపంలో ప్రత్యేకంగా తయారు చేస్తున్న లడ్డూను ప్రతి సంవత్సరం వేలం పాట నిర్వహిస్తున్నారని ఈ వేలంపాటలో దక్కించుకున్న వారికి స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉంటాయన్న ఉద్దేశంతోనే వేలంపాటలో పాల్గొని స్వామివారి లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే



వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పాత రాయచోటి వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు





మనం న్యూస్ రాయచోటి సెప్టెంబర్ 20: పాత రాయచోటి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా జరుపుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన ఊరేగింపులో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. చిన్నారులు, మహిళలు మరియు వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నిమజ్జనం సమయంలో నీటి ప్రదేశాల వద్ద జాగ్రత్తగా ఉండాలి. విద్యుత్ తీగలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలి. డీజేలు, బాణసంచా విషయంలో పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కాలుష్యాన్ని తగ్గించే విధంగా నిమజ్జనం నిర్వహించాలి. భక్తులు పరస్పరం సహకరించుకుంటూ శాంతియుతంగా, సోదరభావంతో ఉత్సవాన్ని ముగించాలి. వినాయకుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలి" అని సుగవాసి ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

# చిన్న కొత్తపల్లిలో ఘనంగా వినాయకుడి ఊరేగింపు

## సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభం



ఒంటిమిట్ట సెప్టెంబర్ 20(మనం న్యూస్) మండల పరిధిలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వినాయకుడి ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సీఐ వెంకటేశ్వర్లును శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన వినాయకుడిని కదిలించి ఊరేగింపును ప్రారంభించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. వినాయకుడి ఊరేగింపు సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలు వెల్లివిరిశాయి. కోలాటం, ఊరేగింపు అందరిని ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ



నాయకులు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, తమ్మిశెట్టి అయ వారయ్య, తమ్మిశెట్టి మధుసూదన్, రాజేశ్వర్, తమ్మిశెట్టి శివ, బి. శ్రీనివాసులు, బత్తల సురేష్, శ్రీకాంత్, మునయ్య, జగన్, చలం, వర్ధన్ రెడ్డి, అయ్యా సుబ్బు, హరి, సుబ్బయ్య, వెంకటేష్, హరి, బి. బాబు, వెంకటేష్, రవి, కాంతయ్య, అంజయ్య, చరణ్ రాయుడు, తమ్మిశెట్టి బాబు, చైతన్య, వంశీ, నవీన్, శీను, శివ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేమాచుపల్లిలో ఉత్సాహంగా వినాయకుడి నిమజ్జనం

## రూ.32వేలు పలికిన వినాయకుడి లడ్డు

చిట్వేలీ సెప్టెంబర్ 20 మనంన్యూస్: వినాయక చవితి సందర్భంగా చిట్వేలీ మండల పరిధిలోని దేమాచుపల్లి గ్రామంలో వినాయకుడి లడ్డూ వేలంపాటను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించిన అనంతరం లడ్డూ వేలంపాట చేపట్టారు. ఈవేలంపాటలో గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను దక్కించు కునేందుకు పలువురు పోటీ పడగా.. చివరకు మన్నూరు వెంకట సుబ్బారెడ్డి అత్యధికంగా రూ.32 వేలు పాట పాడి వినాయకుడి లడ్డూను సొంతం చేసుకున్నారు. వేలంపాట సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. లడ్డూ దక్కించుకున్న వెంకటసుబ్బారెడ్డిని గ్రామస్థులు, భక్తులు అభినందించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ వేలంపాట గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని వినాయక స్వామి నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

